గణతంత్రం..త్రివర్ణ శోభితం

మారేడ్‌పల్లిలోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగుర వేసి వందనం చేస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీతాఫల్‌మండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



గరికపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

తార్నాకలో జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

ఆర్ట్స్ కళాశాల వద్ద జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ఓయూ వైస్ చాన్స్‌లర్ రవీందర్

ఎనిమిదో వార్డు బొల్లారంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత

సికింద్రాబాద్, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని సికింద్రాబాద్ పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన చౌరస్తాలు, కూడళ్లలో జాతీయ జెండాలను ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్‌తో పాటు డివిజన్ కార్పొరేటర్లు,నాయకులు ఎగురవేశారు.

● సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్పొరేటర్ సామల హేమ, యువ నేత రామేశ్వర్ గౌడ్, సీతాఫల్‌మండి ఆసుపత్రి వైద్యాధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

● సీతాఫల్‌మండిలోని సందీప ఆయిల్ లైన్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గరికపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు.

● శ్రీనివాసనగర్ కాలనీ చౌరస్తా వద్ద నాయకులు మేకల హర్ష కిరణ్ కీర్తి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. బీజేపీ నాయకులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, మేకలసారంగపాణి పాల్గొన్నారు.

● సీతాఫల్‌మండి డివిజన్ లోని డబుల్ బెడ్రూం వద్ద నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ హేమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరాటే రాజు, జలంధర్ రెడ్డి, జాకీర్, కుమార్, రాజేశ్ పాల్గొన్నారు.

● జీజేపీ నాయకుడు వినయ్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● వారాసిగూడ చౌరస్తాలో తేదేపా నాయకుడు గరిగె ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారాసిగూడ సీఐ శంకర్ పతాకాన్ని ఆవిష్కరించారు.

● ఇందిరానగర్ కాలనీలో బీజేపి నాయకుడు రవిప్రసాద్‌గౌడ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బేగంపేట్, జనవరి 26: గణతంత్ర దినోత్స వం సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నియోజకవర్గంలోని ఆయా డివిజన్‌లలో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎగురవేశారు.

కంటోన్మెంట్, జనవరి 26: కంటోన్మెంట్ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, కాలనీల్లో వేడుకలు నిర్వహించుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయజెండాను ఎగురవేశారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, లాస్య నందిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, జంపన ప్రతాప్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కేబీ శంకర్ రావు, పింజర్ల మురళీ యాదవ్, వంగల మల్లేశ్, శత్రుఘ్ను మధు, రవికుమార్, ఉదయ్, ఉమేశ్, జంగాల మురళీ యాదవ్, పనస సంతోష్, నరేశ్ ముదిరాజ్, గజ్జెల గోపాల్ పాల్గొన్నారు.

తిరుమలగిరి బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేసి వందనం చేస్తున్న బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కళాశాల వద్ద యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఇరవై అడుగుల భారీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గణేశ్, వివిధ విభాగాల డీన్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్, వివిధ కేంద్రాల డైరెక్టర్లు, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయం ఎదుటతో పాటు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బోయిన్‌పల్లిలోని మూవీ స్పాట్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్

కంటోన్మెంట్ పరిధి బోయిన్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

కొత్త ఎల్లయ్య మెమోరియల్ స్కూల్, మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొమ్మిది వందల అడుగుల జాతీయ జెండాను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలంధర్‌గౌడ్ ఉన్నారు. - బేగంపేట్, జనవరి 26

బేగంపేట్ బ్రాహ్మణవాడిలోని స్వామిరామనంద తీర్థ మెమోరియల్ కమిటీ ప్రాంగణంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి పాల్గొన్నారు. కార్యక్రమంలో పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్‌రావు, సురభి సోలాల్ డైరెక్టర్ శేఖర్ మారంరాజు తదితరులు ఉన్నారు. - బేగంపేట్, జనవరి 26

బన్సీలాల్‌పేట్ : బోయిగూడలోని ముదిరాజ్ భవన్ వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్

శ్రీనివాసనగర్ కాలనీ చౌరస్తా వద్ద జెండా ఎగురవేస్తున్న నాయకులు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, మేకల సారంగపాణి

సీతాఫల్‌మండి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

వారసిగూడ చౌరస్తాలో జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

బోయిన్‌పల్లి చౌరస్తాలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

రెండోవార్డు అన్నానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్

రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్ బస్తీలో జాతీయ జెండాను ఎగుర వేసిన కార్పొరేటర్ కొంతం దీపిక

బేగంపేట్ డివిజన్‌లో జెండాను ఎగుర వేసిన కార్పొరేటర్ మహేశ్వరి

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ చీర సుచిత్ర

అడ్డగుట్టలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్

ఒకటో వార్డు బోయిన్‌పల్లిలోని కడక్‌పురాలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో జెండా ఎగురవేసి వందనం సమర్పిస్తున్న కార్పొరేటర్ హేమలత

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

సనత్‌నగర్ జెక్‌కాలనీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఫుడ్ ఫెస్టివల్, గ్రేట్ గలా తంబోలా కార్యక్రమం ఆకట్టుకున్నది. ఈ ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన 60 స్టాళ్లలో కా లనీ మహిళలు ఇంట్లో తయారు చేసి తీసుకువచ్చిన వంటకాలను ప్రదర్శించగా, కాలనీ నివాసితులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కాలనీ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మల్లు ప్రసాద్, డీఆర్ఎస్ చందులు చక్కటి ఏర్పాట్లు చేశారు. కాలనీకి చెందిన ప్రభ అనంత రెడ్డి, అన్నపూర్ణ (దేవాదాయ శాఖ సహాయ కమిషనర్), శశికళ, శారద వెల్లంకి, భాగ్యలత, వాణి, అమరావతి ఈ కార్యక్రమం పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు. - అమీర్‌పేట్, జనవరి 26

ట్రాఫిక్ పోలీసులకు బారికేడ్లు అందజేత

రిపబ్లిక్ డే సందర్భంగా మహేశ్వరి, ఆంధ్ర పంపు సెట్లు కలిగి ఉన్న కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ వారు సికింద్రాబాద్ మహంకాళి ట్రాఫిక్ పోలీసులకు 13 బారికేడ్లను శుక్రవారం అందజేశారు. మహంకాళి ట్రాఫిక్ పోలీసులకు రాష్ట్రపతి రోడ్డులోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఈ బారికేడ్లను అందించారు. మహంకాళి ట్రాఫిక్ సీఐ ఉమాశంకర్ ప్రోద్బలంతో అందించినట్టు కిర్లోస్కర్ బ్రదర్స్ తెలిపారు. ట్రాఫిక్ ఎస్ఐ శశిధర్ పాల్గొన్నారు. - బేగంపేట్, జనవరి 26

సనత్‌నగర్ జెక్‌కాలనీలో పారిశుధ్య పనులు చేపడుతున్న 17 మందికి కాలనీ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మల్లు ప్రసాద్, డీఆర్ఎస్ చందులు సేఫ్టీ జాకెట్లు పంపిణీ చేశారు.

- అమీర్‌పేట్, జనవరి 26

నేటి నుంచి ఎల్లమ్మ ఆలయంలో

మహాకుంభాభిషేకం

అమీర్‌పేట్, జనవరి 26 : బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలోని దేవతా మూర్తులకు మహా కుంభాభిషేకం శనివారం నుంచి నిర్వహించనున్నట్లు ఈవో కుంట నాగరాజు, చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్ తెలిపారు. 27వ తేదీ నుంచి 31 వరకు ఆలయ ఆవరణలో నిర్వహించే మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి ఈ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి చేతుల మీదుగా వేడుకలు జరుగుతాయని వెల్లడించారు. భక్తులకు ఆలయ వసతి కాంప్లెక్స్ గదులు అద్దెకు ఇవ్వనున్నట్లు వివరించారు.